అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com
# అక్షర కలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com
AK NEWS 24X7
సంపుటి : 19 సంచిక : 185 | 02-10-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక
# యూపీఎస్సీ: ప్రధాని మోదీ



యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.**

ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు.యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం.



ప్రయాణికులను కాపాడేది వాళ్లే..
## ఎమర్జెన్సీలో జరిగేదేంటో ముందే చెప్పిన హీరో పైలట్

షైదుబాయ్ విమాన ప్రయాణికులను విపత్తు నుంచి కాపాడిన పైలట్ స్మిత్ మచ్చార్‌పై ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. దుబాయ్-టెల్ అవీవ్ విమానం కోపైలట్ దాడిలో తీవ్రంగా గాయపడ్డప్పటికీ లెక్క చేయని కెప్టెన్ స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపులు తెరిచి నిందితుడి ప్లాన్స్‌ను భగ్నం చేయగలిగారు. అధిక శాతం మంది ఇజ్రాయెలీలు ఉన్న ప్లేన్‌ను హైజాక్ చేసేందుకే స్మిత్‌పై కోపైలట్ దాడి చేశాడని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సుశిక్షితులైన విమాన సిబ్బంది ప్రాముఖ్యత గురించి కొంతకాలం క్రితం పైలట్ స్మిత్ చెప్పిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

2



ఇళయరాజాకు సుప్రీంకోర్టులో
## ఎదురుదెబ్బ.. 'ఎన్ ఇనియ పొన్ నిలవే'పై అప్పీల్ కొట్టివేత

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. తాను స్వరపరిచిన ప్రముఖ గీతం 'ఎన్ ఇనియా పొన్ నిలవే'కు సంబంధించిన కాపీరైట్ విషయంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇళయరాజా పిటిషన్ వేశారు.

2



అస్సాంలో 9 మంది
## బంగ్లాదేశీయుల అరెస్ట్.. నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం..

'మా ఆస్తులు, మీ ఆస్తులపై
## విచారణకు సిద్ధం'..
### సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



ఆస్తుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం' అని స్పష్టం చేశారు. రేవంత్ సోదరులకు రూ.1,000 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. దీనిపై సిట్టింగ్ జడ్జికి లేఖ రాసేందుకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

2



2

## ఓట్ల తొలగింపుపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు.. ఈసీకి హెచ్చరిక

మాజీ మంత్రి దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(గురువారం) హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలన్నారు.

బీఆర్ఎస్‌తో పొత్తు
## ఉంటుందని ఎవరు అన్నారు?: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ తమ పార్టీ పొత్తు పెట్టుకోదని బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలు ఏవేనా సరే పొత్తుల్లేకుండా పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిస్తూ.. ' బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అన్నారు? పొత్తును ఎవరూ కోరుకోవడం లేదు. మొదట కేటీఆర్ ఆయన చెల్లెలు కవితను కలవమనండి.



2

జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ
## దూకుడు.. సెప్టెంబర్‌లో రూ.5,327 కోట్లు

2




## 40 ఏళ్ల క్రితం నీరజా భానోత్.. నేడు స్మిత్ మచ్చార్.. సేమ్ సీన్ రిపీట్.. కానీ..

2





# పైలట్ మచ్చార్ ధైర్యసాహసాలు దేశానికి గర్వకారణం: ప్రధాని మోదీ

ఇంటర్‌నెట్ డెస్క్:




ఫ్లైదుబాయ్ విమానంలో దుండగుడి చేతిలో గాయపడి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్ కుటుంబంతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మాట్లాడారు. మచ్చార్ భార్య, తల్లిదండ్రులను ఆయన పలకరించారు. ఈ సందర్భంగా మచ్చార్ ధైర్యసాహసాలను ప్రధాని కొనియాడారు. 'దుండగుడి చేతిలో గాయపడినా.. మచ్చార్ తన ప్రాణాలకు తెగించి పోరాడారు. శరీరం రక్తమోడుతున్నా దుండగుడితో పోరాడుతూనే కాక్‌పిట్ డోర్ తెరిచారు. దీంతో విమాన ప్రయాణికులు, సిబ్బంది లోపలికి రావడానికి వీలు కలిగింది. తర్వాత వారంతా ఆ దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. లేకపోతే పరిస్థితి చాలా భయంకరంగా ఉండేది. విమానయాన చరిత్రలో మరో ఘోరం జరిగి ఉండేది. ఆ సమయంలో మచార్ చూపిన ధైర్యం, తెగువ అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన వల్లే 174 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వారి కుటుంబాల్లో ఆయన సంతోషం నింపారు' అని మోదీ పేర్కొన్నారు. దుండగుడితో పోరాడుతూ గాయపడిన మచ్చార్‌కు అవసరమైన సాయం అంతా చేస్తామని మోదీ భరోసా ఇచ్చారు. కాగా.. అంతకుముందు కూడా మచ్చార్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తూ ప్రధాని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ప్రయాణికులను కాపాడేది వాళ్లే.. ఎమర్జెన్సీలో జరిగేదేంటో ముందే చెప్పిన హీరో పైలట్

ఇంటర్నెట్ డెస్క్:

ఫ్లైదుబాయ్ విమాన ప్రయాణికులను విపత్తు నుంచి కాపాడిన పైలట్ స్మిత్ మచ్చార్‌పై ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. దుబాయ్-టెల్ అవీవ్ విమానం కోపైలట్ దాడిలో తీవ్రంగా గాయపడ్డప్పటికీ లెక్క చేయని కెప్టెన్ స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపులు తెరిచి నిందితుడి ప్లాన్స్‌ను భగ్నం చేయగలిగారు. అధిక శాతం మంది ఇజ్రాయెలీలు ఉన్న ప్లేన్‌ను హైజాక్ చేసేందుకే స్మిత్‌పై కోపైలట్ దాడి చేశాడని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సుశిక్షితులైన విమాన సిబ్బంది ప్రాముఖ్యత గురించి కొంతకాలం క్రితం పైలట్ స్మిత్ చెప్పిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. కొంతకాలం క్రితం స్మిత్ ఈ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వృత్తిపరమైన సవాళ్ల గురించి చెప్పారు. 'ఆకాశంలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రయాణికులకు అనారోగ్య సమస్య తలెత్తితే ఏం జరుగుతోందో ఊహించండి. ఆ సమయంలో విమానంలో డాక్టర్ ఉంటే అదృష్టమే. లేదంటే సుశిక్షితులైన విమాన సిబ్బందే ప్రయాణికుల్ని కాపాడగలరు. వారేమీ సర్జరీలు చేస్తారని నేను చెప్పడం లేదు కానీ ఆ సమయంలో తగిన రీతిలో స్పందించేందుకు అవసరమైన శిక్షణ వారికి ఉంటుంది. విమాన సిబ్బంది విషయంలో కొన్ని తప్పుడు అభిప్రాయాలు ఉండటం నిజంగా దురదృష్టకరం. కానీ ఆపద సమయాల్లో ప్రయాణికుల్ని కాపాడేది వారే' అని స్మిత్ నాటి పాడ్ కాస్ట్‌లో వివరించారు.

## ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ.. 'ఎన్ ఇనియ పొన్ నిలవే'పై అప్పీల్ కొట్టివేత

ఢిల్లీ,

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. తాను స్వరపరిచిన ప్రముఖ గీతం 'ఎన్ ఇనియా పొన్ నిలవే'కు సంబంధించిన కాపీరైట్ విషయంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇళయరాజా పిటిషన్ వేశారు. ఈరోజు(గురువారం) ఈ పిటిషన్‌పై జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ల ధర్మాసనం విచారణ జరిపింది. 'మూడు పాని' చిత్రంలోని ప్రఖ్యాత గీతం 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదంలో సంగీత దర్శకుడి అప్పీల్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పాటలోని సంగీతం(ట్యూన్)పై మాత్రమే ఇళయరాజాకు హక్కు ఉంటుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెపింది. సాహిత్యం, సౌండ్ రికార్డింగ్‌పై కాపీరైట్ హక్కులు ఆయనకు చెందవని పునరుద్ఘాటించింది. చిత్ర నిర్మాత నుంచి సౌండ్ రికార్డింగ్‌కు సంబంధించిన హక్కులను పొందిన 'సరిగమ' మ్యూజిక్ లేబుల్‌కు అనుకూలంగా ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సమర్థనీయమేనన్న సుప్రీంకోర్టు పేర్కొంది. 'అఘతియా' చిత్రంలో రీక్రియేటెడ్ వెర్షన్ లైసెన్స్ వివాదంపై ఇళయరాజా దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో మ్యూజిక్ లేబుల్ 'సరిగమ'కు చట్టపరమైన ఊరట లభించినట్లైంది.

## అస్సాంలో 9 మంది బంగ్లాదేశీయుల అరెస్ట్.. నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం..

ఇంటర్నెట్ డెస్క్:

దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన తొమ్మిది మంది బంగ్లాదేశీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బొంగాయిగావ్ జిల్లాలోని న్యూ బొంగాయిగావ్ రైల్వే స్టేషన్‌లో 9 మంది బంగ్లాదేశ్ జాతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. బొంగాయిగావ్ సరిహద్దు పోలీసులు, ప్రభుత్వ రైల్వే పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో వీరిని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే టికెట్ కౌంటర్ సమీపంలో తొలుత ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సమాచారం సేకరించి మరో ముగ్గురిని కూడా పట్టుకున్నారు. మొత్తం తొమ్మిది మందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వారి గుర్తింపు, భారత్‌లోకి వచ్చిన మార్గం, ప్రయాణ ఉద్దేశం తదితర అంశాలపై విచారణ జరుగుతోంది. వారి నుంచి 6 మొబైల్ ఫోన్లు, 4 బంగ్లాదేశ్ జాతీయ గుర్తింపు కార్డులు, ఒక బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్, మూడు నకిలీ భారతీయ ఆధార్ కార్డులు, 5 రైల్వే టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ పత్రాలపై మరింత పరిశీలన జరుగుతోంది.వీరు పొరుగు రాష్ట్రం మీదుగా అస్సాంలోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు . న్యూ బొంగాయిగావ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పని కోసం వెళ్లేందుకు వారు ప్రణాళిక వేసుకున్నారని పోలీసు అధికారి పేర్కొన్నారు. అయితే, వారు భారత్‌లోకి ఏ మార్గంలో ప్రవేశించారు? వారికి నకిలీ భారతీయ గుర్తింపు కార్డులు ఎలా లభించాయి? ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## 'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం'.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్,

ఆస్తుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం' అని స్పష్టం చేశారు. రేవంత్ సోదరులకు రూ.1,000 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. దీనిపై సిట్టింగ్ జడ్జికి లేఖ రాసేందుకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. 'మిమ్మల్ని వదలం.. హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. మా తాతకు చింతమడకలో వందల ఎకరాలు ఉండేవి. ఇందుకు సంబంధించిన వివరాలు కూడా సీఎంకు పంపిస్తా' అని కేటీఆర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు

ఎన్నో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు బాధలో ఉన్నారని.. వారికి 6 గంటల కరెంట్ కూడా రావడం లేదని తెలిపారు. మోసపోతే గోసపడతారని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని గుర్తుచేశారు. పాత రోజులు మళ్లీ తీసుకొస్తామని రేవంత్ చెప్పారని.. చెప్పినట్టే ఇబ్బందులు ఉన్న పాత రోజులు తెచ్చారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం, కరెంట్ కొనుగోళ్లపై కమిషన్లు తుస్సుమన్నాయని అన్నారు. ఫార్ములా-ఈపై కేసు పెట్టారని.. ఏం తేల్చారని ప్రశ్నించారు.

సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటనపై

సీఎం రేవంత్ రెడ్డి బాధ ఏంటో ఎవరికీ అర్థంకావడం లేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లలో 35 మంది నేత కార్మికులు చనిపోయారన్నారు. సీఎం రేవంత్ వారిని ఆదుకుంటారని అనుకున్నామని.. రూ.10 లక్షల నష్టపరిహారం ప్రకటిస్తారని ఆశించామని తెలిపారు. శత్రుదేశం మీదకు దండయాత్రకు వెళ్లినట్టు సిరిసిల్లకు వెళ్లారని విమర్శించారు. సీఎం రేవంత్ పర్యటనలో పోలీసులు తప్ప ప్రజలు లేరంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## ఓట్ల తొలగింపుపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు.. ఈసీకి హెచ్చరిక

హైదరాబాద్,

: మాజీ మంత్రి దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(గురువారం) హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలన్నారు. లేదంటే ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు.. బీజేపీతో కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు.కేవలం హిమాయత్ నగర్ డివిజన్‌లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని దానం అన్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని మాజీ మంత్రి దానం నాగేందర్ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అన్నారు?: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇంటర్నెట్ డెస్క్:

తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ తమ పార్టీ పొత్తు పెట్టుకోదని బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలు ఏవేనా సరే పొత్తుల్లేకుండా పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిస్తూ.. ' బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అన్నారు? పొత్తును ఎవరూ కోరుకోవడం లేదు. మొదట కేటీఆర్ ఆయన చెల్లెలు కవితను కలవమనండి. తరువాత వేరే పొత్తులు కోరుకోవచ్చు' అని కిషన్ రెడ్డి అన్నారు.

## జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ దూకుడు.. సెప్టెంబర్‌లో రూ.5,327 కోట్లు

ఢిల్లీ,

దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో సానుకూలమైన వృద్ధి నమోదైంది. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా గణనీయమైన అభివృద్ధి కనిపించింది. జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ రాష్ట్రం దూసుకెళ్తోంది. సెప్టెంబర్ నెలలో 18 శాతం వృద్ధితో రూ.5,327 కోట్ల డొమెస్టిక్ జీఎస్టీ రెవెన్యూ నమోదు అయ్యింది. ఆర్థిక సంవత్సరం ప్రారంభం (ఏప్రిల్) నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి అందిన పోస్ట్-సెటిల్‌మెంట్ జా+టూ మొత్తం రూ.22,231 కోట్లుగా ఉంది. మొత్తం 18 శాతం వృద్ధి నమోదైంది. జాతీయ సగటు వృద్ధి రేటును తెలంగాణ పన్నుల సేకరణ వెనక్కినెట్టింది.ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ జీఎస్టీ వసూళ్లు స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. సెప్టెంబర్ నెలలో రూ.3,599 కోట్ల డొమెస్టిక్ జీఎస్టీ రెవెన్యూ నమోదు అయ్యింది. ఇది 6 శాతం వృద్ధిగా నమోదైంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2026 మధ్య కాలంలో ఏపీకి సమకూరిన మొత్తం పోస్ట్-సెటిల్‌మెంట్ జా+టూ రెవెన్యూ రూ. 19,598 కోట్లుగా నమోదైంది.18 శాతం వృద్ధి నమోదైంది. సెటిల్‌మెంట్‌ల ప్రక్రియతో పాటు పన్నుల రూపంలో రాష్ట్రాలకు వస్తున్న ఆదాయం ఆశాజనకంగా ఉందని తాజా జీఎస్టీ నివేదిక వెల్లడించింది.

## 40 ఏళ్ల క్రితం నీరజా భానోత్.. నేడు స్మిత్ మచ్చార్.. సేమ్ సీన్ రిపీట్.. కానీ..

ఇంటర్‌నెట్ డెస్క్:

స్మిత్ మచ్చార్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తున్న పేరు. 31 వేల అడుగుల ఎత్తులో నడుస్తున్న విమానంలో దుండగుడితో వీరోచితంగా పోరాడిన మచ్చార్‌పై ప్రస్తుతం ప్రశంసల జల్లు కురుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా తదితర దేశాల అధినేతలు కూడా ఆయన ధైర్యసాహసాలను కొనియాడారు. కాగా.. మచ్చార్‌లాగే 40 ఏళ్ల క్రితం నీరజా భానోత్ కూడా ప్రయాణికుల ప్రాణాలు కాపాడారు. అయితే, దుండగుడి దాడి నుంచి మచ్చార్ ప్రాణాలతో బయటపడగా.. నీరజ మాత్రం టెర్రరిస్టుల కాల్పుల్లో అమరులయ్యారు. ఆ యోధురాలి గురించి తెలుసుకుందాం.

### నాడు ఏం జరిగిందంటే..

అది 1986 సెప్టెంబర్ 5. అమెరికా ఎయిర్‌లైన్స్ ప్యాన్ అమెరికన్ వరల్డ్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 747 విమానం (ప్యాన్ యామ్ ఫ్లైట్ 73) ముంబై నుంచి ఫ్రాంక్‌ఫర్ట్, న్యూయార్క్‌కు బయల్దేరింది. విమానం కరాచీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఆ టైంలో నలుగురు టెర్రరిస్టులు.. నకిలీ ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ వాహనం ద్వారా ఆయుధాలతో విమానంలోకి ప్రవేశించారు. నాడు సీనియర్ ఫ్లైట్ అటెండెంట్‌గా ఉన్న నీరజ.. టెర్రరిస్టులు చొరబడిన విషయాన్ని గమనించి, వెంటనే కాక్‌పిట్‌లోని పైలట్లకు కోడ్ భాషలో సమాచారం పంపారు. దీంతో పైలట్లు కాక్‌పిట్ నుంచి రీల్ కేబుల్స్ సాయంతో (సాధారణంగా బోయింగ్ 747 విమానంలో రీల్ కేబుల్స్ అమర్చబడి ఉంటాయి) రన్‌వేపై దిగారు. టెర్రరిస్టులు అమెరికన్ల పాస్ పోర్టు ఇవ్వాలని అటెండెంట్లను భయపెట్టారు. అప్పుడు విమానంలో మొత్తం 379 మంది ఉన్నారు. కానీ, నీరజ నేతృత్వంలోని టీం సభ్యులు 43 మంది అమెరికా ప్రయాణికుల పాస్‌పోర్టులను రహస్యంగా సేకరించారు. కొన్నింటిని సీట్ల కింద దాచారు. మరికొన్ని పాస్‌పోర్టులను టాయిలెట్‌లో ఫ్లష్ చేశారు. అలా అమెరికన్ల గుర్తింపు బయటకు రాకుండా చూశారు. ఇలా మొత్తం 16 నుంచి 17 గంటలు గడిచిపోయాయి. అప్పటికే విమానంలోని పవర్ యూనిట్, బ్యాకప్ బ్యాటరీలు డ్రెయిన్ అయిపోయాయి.

### రంగంలోకి పాక్ మిలిటరీ

బయట ఉన్న పాక్ మిలిటరీ రంగంలోకి దిగింది. విమానాన్ని చుట్టు ముట్టింది. దీంతో టెర్రరిస్టులు ప్రయాణికులపై విచ్చలవిడిగా కాల్పులు జరపడం మొదలుపెట్టారు. నీరజ, ఆమె టీం సభ్యులు ఎమర్జెన్సీ తలుపులను తెరిచి ప్రయాణికులకు రక్షణగా నిలిచారు. టెర్రరిస్టుల బులెట్లు ప్రయాణికులకు తగలకుండా నీరజ అడ్డుపడ్డారు. అంతేకాకుండా ముగ్గురు పిల్లలకు ఆమె కవచంగా మారి వారి ప్రాణాలను రక్షించారు. టెర్రరిస్టుల తుపాకుల బులెట్లు



దూసుకుపోవడంతో ఆమె తన ప్రాణాలను కోల్పోయారు. అప్పటికే పాక్ మిలిటరీ.. విమానంలోకి ప్రవేశించి టెర్రరిస్టులను పట్టుకుంది. విమానంలో ఉన్న మొత్తం 379 మంది ప్రయాణికుల్లో 359 మందిని విమాన సిబ్బంది కాపాడారు. వారిలో నీరజ అమరులయ్యారు. తర్వాతి 1987లో భారత ప్రభుత్వం నీరజకు అశోక చక్ర (మరణానంతరం) అవార్డుతో గౌరవించింది. ఈ అవార్డు పొందిన మొట్టమొదటి మహిళగా, అత్యంత పిన్న వయస్కురాలిగా నీరజ గుర్తింపు పొందారు. అలాగే, నీరజ అనే పేరుతో 2016లో సినిమా కూడా విడుదలైంది. కాగా.. మరో రెండు రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 7న నీరజ 24వ పుట్టినరోజు ఉంది. తన పుట్టినరోజుకు రెండు రోజుల ముందే ఆమె అమరులయ్యారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# డ్రాగన్ తో చర్చలు సఫలీకృతం అయ్యేనా!?

భారత్ తో డ్రాగన్ మళ్లీ కలిసేందుకు సిద్ధమైంది. గత విద్వేషాలకు స్వస్తి పలుకుతూ భారత్ తో సుస్థిర బంధం ఏర్పరుచుకోవడానికి చైనా తహతహ లాడుతోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తదనంతర పరిణామాలతో భారత్ విమానయాన సంస్థలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేసింది. దీంతో పాకిస్తాన్ మీదుగా వెళ్లాల్సిన భారత విమానాలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఐరోపా, ఉత్తర అమెరికా వైపు వెళ్లే విమానాలు ఇతర మార్గాల్లో వెళ్తున్నాయి. దీనివల్ల ప్రయాణ సమయం, నిర్వహణ ఖర్చు పెరగడం వల్ల విమానయాన సంస్థలపై ఆర్థిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ గత ఏడాది కాలంగా ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా చైనాలోని హోటాన్ మీదుగా విమానాలు నడిపేందుకు అనుమతివ్వాలని డ్రాగన్ ను కోరుతోంది. అయితే ఇన్నాళ్లూ భారత్ చేసిన ఈ ప్రతిపాదనపై చైనా స్పందించడం లేదు. కానీ తాజాగా బ్రిక్స్ సదస్సు సందర్భంగా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ భారత్‌లో పర్యటించినప్పుడు.. ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనా అధికారులతో భారత అధికారులు చర్చలు జరుపుతున్నారు. భారత విమానయాన సంస్థలకు ప్రత్యామ్నాయ మార్గంగా జిన్‌జియాంగ్ గగనతలాన్ని ఇచ్చేందుకు భారత్.. చైనాతో చర్చలు జరుపుతోందని అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతోందని వారు స్పష్టం చేశారు. జిన్‌పింగ్ ఢిల్లీ పర్యటనకు ముందు, చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, ఆరు సంవత్సరాలుగా నిలిపివేసిన మార్గాన్ని పునరుద్ధరిస్తూ.. సెప్టెంబర్ 21 నుండి గ్వాంగ్‌జౌ-న్యూఢిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కోవిడ్ మహమ్మారి, భారత్-చైనా సరిహద్దు వెంబడి నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.



ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంలో ఇదొక భాగం. భారత్-చైనా మధ్య పునఃప్రారంభించిన తొలి భారతీయ విమానయాన సంస్థ ఇండిగో. గత అక్టోబర్‌లో కోల్‌కతా-గ్వాంగ్‌జౌ మధ్య ఇండిగో సర్వీసులను పునఃప్రారంభించింది. నవంబర్‌లో ఢిల్లీ-గ్వాంగ్‌జౌ మధ్య కూడా భారత్-చైనా ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 1న ఢిల్లీ-షాంఘై సర్వీసులను నడిపింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు చైనా మీదుగా ఇతర దేశాలకు వెళ్లేందుకు భారత్ అనుమతులు కోరుతోంది. మరోవైపు భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే నేడు మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభిప్రాయపడ్డారు. సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. సోమవారం న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు స్పందించారు. "గతంతో పోలిస్తే ప్రస్తుతం సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా అని నన్ను అడిగితే, 'అవును' అని అంటాను. 2024తో పోలిస్తే అవి మరింత మెరుగ్గా ఉన్నాయి." అన్నారు. 2020లో భారత్-చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నిలిచిపోయాయని జైశంకర్ చెప్పారు. వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా జారీ, విమాన సర్వీసులు మాత్రం ప్రభావితమయ్యాయని వివరించారు. ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పరిష్కారం కాగానే, సంబంధాలు మెరుగుపడటం సహజమని అన్నారు. మేము ఒక అత్యంత ప్రాథమిక సూత్రానికి వచ్చాం. సరిహద్దు పరిస్థితే మన సంబంధాల స్థితిని నిర్ణయిస్తుంది. సరిహద్దులో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా, సంబంధాలు మాత్రం సాధారణంగా ఉండాలని ఆశించడం సాధ్యం కాదు. సరిహద్దు పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్న కొద్దీ, మన సంబంధాలు కూడా సాధారణ స్థితికి వస్తాయి. సంబంధాలు సాధారణ స్థితికి రావడం వల్ల మన ఇద్దరికీ ప్రయోజనం చేకూరుతుంది. ఒక నిర్దిష్ట సమస్యపై మాత్రమే పూర్తిగా దృష్టి సారించి, తద్వారా నష్టపోయే పరిస్థితిని నేను కోరుకోను. నాకు అనుకూలమైన పరిష్కారం దొరికితే, దానినే ఎంచుకోవడానికి నేను ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. మన మధ్య సంబంధాల్లో ప్రతిష్టంభన లేదా క్షీణత అనేది వాస్తవానికి మనలో ఎవరికీ ప్రయోజనం చేకూర్చదు. పైగా దీనివల్ల మూడో పక్షాలే లాభపడతాయి. ఇదే విషయాన్ని భారత్? చాలా కాలంగా చైనాకు చెబుతోంది. అలాగే, 'ఇతరులకు ప్రయోజనం చేకూర్చే సమస్యలో మనం చిక్కుకుపోకూడదు' అనే అత్యంత ప్రాథమిక దౌత్య సూత్రాన్ని కూడా మేము నిలకడగా పాటించాం. ఏ కారణం చేతనో, చైనా పక్షం దీనిని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది. అయితే, ఆ సుదీర్ఘ ప్రతిష్టంభన మన ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడలేదని నా అభిప్రాయం. అది వారికి కూడా ఏ విధంగానూ మేలు చేయలేదు. మన సంబంధాల్లో మెరుగుదల అనేది కేవలం చైనాతోనే కాకుండా, ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాల్లోనూ మన స్థానాన్ని బలోపేతం చేస్తుందని నేను భావిస్తున్నాను." అని జైశంకర్? అన్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే బ్రిక్స్ ( సదస్సు కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం వంటి పరిణామాలు జరిగాయి. మరోవైపు సీమాంతర ఉగ్రవాదమే భారత్‌కు ఉన్న ప్రధాన ఆందోళన అని విదేశాంగమంత్రి జా.జైశంకర్ అన్నారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రపంచంలో మరే దేశం కూడా భారత్‌లా ఉగ్రవాద బాధితురాలిగా లేదన్నారు. కీలకమైన ఈ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోకపోతే ద్వైపాక్షిక సంబంధాలపై కచ్చితంగా ప్రతికూల ప్రభావం పడుతుందని జైశంకర్ హెచ్చరించారు. మరోవైపు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారైతే ఇరు దేశాల సంబంధాలు మరింత మెరుగుపడతాయని జైశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్ హయాంలో అమెరికా-పాకిస్థాన్ మధ్య బంధం బలపడుతున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏదిఏమైనా ఇరు దేశాల మధ్య చర్చలు ఫలించి గగనతలంపై విమానాల రాకపోకలు మళ్లీ పునఃప్రారంభం కావాలి. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఇతర సమస్యలపై కూడా అధికారులు దృష్టి సారించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**కారేపల్లిలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం, 50 పడకల ఆసుపత్రి నిర్మించాలి**

**అక్టోబర్ 10, 11న జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**-- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**అక్షర కలం/ సింగరేణి:**

రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభకు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరగాలంటే తండాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. కారేపల్లి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన తండాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే కారేపల్లి మండల కేంద్రంలో ఎకరం భూమిని కేటాయించి సేవాలాల్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మహాసభ తీర్మానించింది. విద్య, వైద్య రంగాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నందున గిరిజనులు, సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జామారావు, సిఐటియు మండల కన్వీనర్, కే నరేంద్ర సంఘ నాయకులు బానోతు బన్సీలాల్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, వాంకుడోత్ రాందాస్ నాయక్, భూక్య రమేష్, తోపియా నాయక్, మాలోతు బాలునాయక్, వానతో శ్రీనివాస్ నాయక్, ధరావత్ వినోద్ నాయక్,మాలోతు బాలు బానోత్ శ్రీను భూక్య రాంబాబు వాంకుడు రాందాస్ నాయక్ ధరావత్ రవికుమార్ బానోత్ వెంకటేశ్వర్లు అజ్మీర రామదాసు ధరావత్ వినోద్ కుమార్ మాలోత్ శ్రీను భూక్య రమేష్ అజ్మీర శ్రీను వాంకడోత్ బాబురావు రవి నాయక్ వాంకడోత్ ధడ సింగ్ నునావత్ వెంకన్న కిషన్ భూక్య రాజేష్ బానోత్ రాజేష్ బానోత్ బాల తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అధ్వర్యంలో. రక్తదాన శిబిరం నిర్వహించినారు. రాజేష్ పాండే డి.ఐ.జి, ఓపిఎస్ సిఆర్పిఎఫ్.

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం, అక్టోబర్ 1, 2026 జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, ఇంజిరామ్లో 219వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఆపరేషన్ కొంటా అధికారి శ్రీ రాజేష్ పాండే, డి.ఐ.జి, ఓపిఎస్ కుంట, వారు ప్రారంభించగా కమాండెంట్లు ప్రేమ్ జీత్ కుమార్,విజయ భాస్కర్, పార్థసారథి ఘోష్, విశ్వదీప్, సుధీర్ కుమార్ చౌహాన్, మరియు మెడికల్ ఆఫీసర్ డా,,సుప్రియ మరియు జవాన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ పాండే, డిఐజి మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, కేన్సర్ వ్యాధి వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ డా,, ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు హాజరై రక్తదాతలను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 59 మంది రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలోని ప్రధాన రక్త బ్యాంకుల్లోఒకటిగాసేవలందిస్తోందని, అత్యంత ఆధునికమైన పరికరాలు ఈ బ్లడ్ బ్యాంక్లో సమకూర్చబడినవని, సురక్షితమైన రక్తాన్ని అవసరమైన వారికి సరఫరా చేస్తున్నామని ఈ సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపినారు. తదుపరి వారు సిఆర్పిఎఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా,, ఎ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి టి.వి. బాలయోగి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.జి. తిలక్, యంబి నర్సారెడ్డి, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# "పోషణ ఆరోగ్య రక్షణ"

**-పోషణ మాసం వారోత్సవాల్లో సామూహిక శ్రీమంతాలులి**

**అక్షర కలం/ ఖమ్మం నగరం :**



ఖమ్మం నగరంలోని ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ద్వారకానగర్ , ఖురహాన్‌పురం సెక్టార్లలో పోషణ మాసం వారోత్సవాల్లో భాగంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు , అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ వీరభద్రమ్మ , మాజీ కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం , రాపర్తి శరత్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు గర్భిణీలు , బాలింతలు , చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు . అనంతరం గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా చీర , సారె అందించి , గాజులు తొడిగి ఆశీర్వదించారు . సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు ఖమ్మంలో పోషణ మాసం వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు . ఇందులో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ గర్భిణీలు , బాలింతలు , చిన్నారులకు అవసరమైన పోషకాహారం , టీకాలు , మందులు , ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు చిన్నారుల్లో అంగవైకల్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధిక,సుధా భవాని, టీచర్లు పీ స్వరాజ్యం,నాగమణి, అరుణ,విజయలక్ష్మి జ్యోతి , కే జ్యోతి, లలిత రజిని, సుస్మిత, వసంత, ఈశ్వరి,కృష్ణవేణి, కరుణ, సావిత్రి, రాణి, అంకమ్మ, రాణి, కరుణ శ్రీదేవి, చైనాజు ఉపేంద్ర పాల్గొన్నారు.

# విజయయంతంగా ముగిసిన ఏ.ఐ.కె. ఎం. ఎస్ అఖిల భారత మహాసభ

**౹౼ అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఏఐకేఎంఎస్ మహాసభ ముగిసింది. పోరాటపటిమ గల ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిస్తూ, గత బృందంతో కొత్త నాయకులు నాయకత్వం వహించనున్నారు. ఫాసిస్ట్ దాడులు, కార్పొరేట్ దోపిడీ, భూస్వాముల అణచివేతను తిప్పికొట్టడానికి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంఘటితం కావాలని రైతులను ప్రేరేపించాలని కొత్త అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కార్యకర్తలకు పిలుపునిచ్చారు; జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన ఉద్యమాలను నిర్మించాలి. ఎరుపు రంగు నేపథ్యంలో ఆకుపచ్చ గీత, నాగలి, కొడవలితో కూడిన కొత్త జెండాను 4వ మహాసభ ఏఐకేఎంఎస్ మహాసభఆమోదించింది. అనేక రైతు సమస్యలు, నీటి సంక్షోభం తీవ్రత, అప్రజాస్వామిక చట్టాల రద్దు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ని శిక్షించాలని తీర్మానాలు ఆమోదించింది. ఏఐకేఎంఎస్ 4వ మహాసభ నిన్న రాత్రి సుమారు 8.30 గంటలకు కామ్రేడ్ అజ్మీర్ సింగ్ హాల్ (ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్, ఖమ్మం)లో ముగిసింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కామ్రేడ్ నిర్భయ్ సింగ్ దుడికే, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.వి. చలపతి రావు తమ భుజాలపై మోపబడిన బాధ్యతలను వినయంగా స్వీకరిస్తూ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామీణ భారతదేశ దోపిడీకి సంబంధించిన మూల సమస్యల పట్ల తమను తాము పునఃసమీక్షించుకోవాలని వారు అగ్రగామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, తమ పనితీరును మార్చుకుని, జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన, పోరాటపటిమ గల ఉద్యమాలను నిర్మించేందుకు భూమిలేనివారు, వ్యవసాయ కార్మికులు, చిన్న, మధ్యతరహా రైతులను సంఘటితం చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్-బీజేపీ, ఇతర డబుల్ ఇంజన్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులపై చేస్తున్న ఫాసిస్టు దాడులను ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారా మాత్రమే తిప్పికొట్టగలమని వారు అన్నారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, ఆహార శుద్ధి, నిల్వ, మార్కెటింగ్ రంగాల నుండి అన్ని కార్పొరేషన్లు, దేశ, విదేశీ బహుళజాతి, కార్పొరేట్ సంస్థలను నిషేధించాలనే తమ డిమాండ్ను వారు నొక్కి చెప్పారు. ఈ నూతన సామ్రాజ్యవాద ధోరణి, రైతులపై భూస్వాముల దాడులను మరింతగా ప్రోత్సహించిందని, తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయల రైతుల పోరాటాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు. రైతుల పోరాటానికి ఐక్య సంస్థగా ఎస్కేఎం అభివృద్ధిని ప్రశంసిస్తూ, వరి ధన్యానికి కేవలం 3 శాతం, గోధుమలకు ఒక శాతం కంటే తక్కువ మాత్రమే ధర పెంచడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. అంతకుముందు జరిగిన సమావేశం, కామ్రేడ్లుఆశిష్ మిట్టల్, సుధాకర్లను ఉపాధ్యక్షులుగానూ, కామ్రేడ్లు బాలచంద్ర, రమీందర్ సింగ్లను కార్యదర్శులుగానూ, కామ్రేడ్ చిట్టిపాలో వెంకటేశ్వర్లుని కోశాధికారిగా, కామ్రేడ్స్ వి. వెంకట్రామయ్య, గౌనీ ఐలయ్య, సుశాంతో ఝా, దేబాజిత్ చౌదరి, శంభు ప్రసాద్, ధరంపాల్ సింగ్, జెడ్.పి.ఎస్.సి. నుండి కామ్రేడ్ ముఖేష్ మలౌత్లను సభ్యులుగా కలిగిన 15 మంది సభ్యుల కేంద్ర కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకుంది. వ్యవసాయ పోరాటాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ సమావేశం తన జెండాను మార్చడం ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చింది. ఆమోదించిన కొత్త జెండాలో ఎడమవైపున ఆకుపచ్చ పట్టీపై నిలువుగా ఏఐకేఎంఎస్ చిహ్నం, వెడల్పాటి ఎర్రటి ఆధారంపై రైతులు, వ్యవసాయ కార్మికుల సాంప్రదాయ చిహ్నాలైన నాగలి, కొడవలి ఉన్నాయి. కార్పొరేషన్ల దాడులు తీవ్రతరం అవుతున్న కొద్దీ, పోరాటాలలో భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ భాగస్వామ్యం పెరగడం ఖాయమనీ, పోరాటంలో ఇరు వర్గాల ఐక్యతకు జెండా ప్రతీకగా నిలవాలనే వాస్తవాన్ని గుర్తించి ఈ జెండాను రూపొందించారు. ఈ సమావేశం 17 తీర్మానాలను పరిశీలించి, రాబోయే పోరాటాలకు మార్గనిర్దేశం చేసేందుకు వాటిని ప్రత్యేక అంశాలుగా అమోదించింది. వీటిలో పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకత; కరువు, వరదల శాస్త్రీయ నిర్వహణకు మద్దతు; కెన్ బెట్వా నదుల అనుసంధానానికి వ్యతిరేకత; రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ సమస్యను పరిష్కరించడం, నదీతీర ప్రాంతాల సూత్రాన్ని అమలు చేయడం, వ్యవసాయ-వాతావరణ మండలాలకు అనుగుణంగా పంటల సరళిని మార్చడం; స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఖీూాం), ముఖ్యంగా అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకించడం; ఈ-20 పెట్రోల్ కోసం ఆహార ధాన్యాల నుండి ఇథనాల్ ఉ త్పత్తిని ప్రోత్సహించడాన్ని వ్యతిరేకించడం; కొనుగోలుకు హామీ ఇస్తూ సి2ం50% వద్ద కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) అమలు; వ్యవసాయ కార్మికులతో సహా రైతులందరికీ రుణమాఫీ, ఆత్మహత్యలను ఆపడం; పేదరికాన్ని తగ్గించామన్న ప్రభుత్వ తప్పుడు వాదనలను ఖండించడం; గల్ఫ్, ఇరాన్, గాజా, లెబనాన్, సిరియాలపై సామ్రాజ్యవాద యుద్ధాలనూ, ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్నీ ఖండించడం; పెరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా, ఖూూూ, చీూూ వంటి నల్ల చట్టాలను రద్దు చేయడం, వాటి కింద నిర్బంధంలో ఉన్న ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేయడం; భూ గరిష్ఠ పరిమితిని తగ్గించి, పేదలకు భూమిని పంపిణీ చేయడం; వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించడం వంటివి ఉన్నాయి. కార్పొరేట్ జోక్యం, ఆధిపత్యాలకు వ్యతిరేకంగా; బలవంతపు నిర్వాసితానికి వ్యతిరేకంగా; అటవీ హక్కుల అమలు కోసం, ఈ చట్టాల కింద గ్రామ సభల అధికారాలను నిరాకరించే ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా; వీవీణ= చట్టానికి సవరణలకు వ్యతిరేకంగా; అలాగే, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తొలగించి అరెస్టు కోసం చేయాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానాలు చేసింది.

సుమారు 100 మంది వాలంటీర్లు రోజుల తరబడి చేసిన కృషిని అభినందిస్తూ ప్రతినిధులందరూ గట్టిగా చప్పట్లు కొట్టి వారిని వేదికపైకి ఆహ్వానించడం, ఆ తర్వాత 'అరుణోదయ' బృందం 'కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్' గీతాన్ని ఆలపించడంతో ఈ మహాసభ ముగిసింది

ఈ విలేకరుల సమావేశంలో జాతీయ దుడికె నిర్భయ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ చలపతిరావు జాతీయో ఉపాధ్యక్షులు టి సుధాకర్ ఆశిష్ మిట్టల్, జాతీయ కార్యదర్శి రవీందర్ సింగ్ పాటియాల, జాతీయ కార్యవర్గ సభ్యులు వి వెంకట్రామయ్య, గోని ఐలయ్య, తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ రికార్డ్ బ్రేక్..

### 5 రోజుల్లో 3మెడల్స్ గెలిచిన గుల్వీర్

సియా క్రీడల్లో భారత అథ్లెట్స్ పతకాల పంట పండిస్తున్నారు. మూడు పతకాలు సాధించిన రెండవ భారతీయ అథ్లెట్‌గా గుల్వీర్ సింగ్ నిలిచారు. గతంలో ఈ చారిత్రాత్మక రికార్డు దిగ్గజ భారతీయ అథ్లెట్ పి.టి. ఉష పేరిట ఉండేది. పి.టి. ఉష 1986 సియోల్ ఆసియా క్రీడల్లో నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని గెలుచుకున్నారు. 1986 ఆసియా క్రీడల తర్వాత మొదటిసారిగా ఒక భారతీయ క్రీడాకారుడు పతకాల హ్యాట్రిక్ సాధించాడు. ఆసియా క్రీడలలో గుల్వీర్ ప్రయాణం ఒక సినిమా కథను తలపించేలా సాగింది. అతను కేవలం ఐదు రోజుల్లోనే నాలుగు పరుగుల పోటీలలో పాల్గొన్నాడు. 1,500 మీటర్ల నుండి 10,000 మీటర్ల వరకు జరిగిన వివిధ ఈవెంట్లలో అతను ట్రాక్‌పైకి దిగి, ప్రతిసారీ పతకం సాధించాడు.గుల్వీర్ సాధించిన చారిత్రాత్మక హ్యాట్రిక్ పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంతో మొదలైంది. అతను ఈ పందెన్ని 28:29.38 నిమిషాల్లో పూర్తి చేసి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత 1,500 మీటర్ల పరుగులో 3:36.72 సమయంతో తన వ్యక్తిగత అత్యుత్తమ రికార్డును నమోదు చేసి మరో రజత పతకాన్ని సాధించాడు. వరుసగా మూడు రేసుల వల్ల కలిగిన ఒత్తిడి, అలసట ఉన్నప్పటికీ, గుల్వీర్ ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో 13:32.75 సమయంతో మూడవ స్థానంలో నిలిచి, అతను కాంస్య పతకాన్ని సాధించాడు. జపాన్‌లో ఐదు రోజుల్లో మూడు పతకాలు సాధించడం ద్వారా గుల్వీర్ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించాడు. ఈ ఘనతతో భారత అథ్లెటిక్స్ చరిత్రలో అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆసియా క్రీడల తర్వాత ఇప్పుడు ఒలింపిక్స్‌లోనూ అటువంటి ప్రదర్శనే చేసి భారత్ కోసం పతకం సాధించాలని గుల్వీర్ ఆశిస్తున్నాడు. ఆసియా ఒలింపిక్స్‌లో గుల్వీర్ సింగ్ రికార్డు బ్రేక్ చేయడమే కాకుండా వరుసగా నాలుగు పతకాలు సాధించడం పట్ల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. నీలాంటి వాళ్లు దేశఖ్యాతిని పెంచిన ఛాంపియన్స్ అంటూ కితాబిచ్చారు.

# కోహ్లీని స్వేచ్ఛగా ఆడనిస్తే ఒంటిచేత్తో గెలిపిస్తాడు

### భారత క్రికెట్ జట్టు కెప్టెన్

### శుభమన్ గిల్ ప్రశంసల వర్షం

భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రశంసల వర్షం కురిపించాడు. తిరువనంతపురం వేదికగా పర్యాటక వెస్టిండీస్ జట్టుతో ఆదివారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ గిల్, స్టార్ ఆటగాడు కోహ్లీ శతకాలతో రెచ్చిపోయారు. ఫలితంగా ప్రత్యర్థి నిర్దేశించిన 295 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా 41.4 ఓవర్లలోనే చేరుకుంది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ గిల్ స్పందిస్తూ, మ్యాచ్ అనంతరం కెప్టెన్ శుభ్మన్ గిల్ మాట్లాడుతూ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. 'విరాట్ భాయ్‌ను తన ఆటను ఆస్వాదించనివ్వాలి. అతడిని ఎలాంటి ఒత్తిడికి గురిచేయాల్సిన అవసరం లేదు. తనదైన రోజున ఎలాంటి మ్యాచ్‌నైనా ఒంటిచేత్తో గెలిపించగల సత్తా అతడికి ఉంది. ప్రస్తుతం కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు' అని గిల్ అన్నాడు.

ఇదే మ్యాచ్‌లో కోహ్లీ 15,000 వన్డే పరుగుల మైలురాయిని అందుకోవడం విశేషం. తన సెంచరీ సంతోషాన్నిచ్చినా, మ్యాచ్‌ను ముగించలేకపోయాననే స్వల్ప అసంతృప్తి ఉందని గిల్ వ్యాఖ్యానించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో కోహ్లీ 88 బంతుల్లో 139 పరుగులు చేయగా, గిల్ 110 రన్స్ చేశారు. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యాన్ని దక్కించుకుంది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# థియేటర్లలో తమన్నా కోసం ఛర్ పూజ..

బాలీవుడ్ నటులు సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటించిన 'ది వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లలో ప్రస్తుతం ఒక అరుదైన, ఆసక్తికరమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. ముఖ్యంగా బీహార్, దాని పరిసర ప్రాంతాల్లోని ప్రేక్షకులు సినిమా హాళ్లను ఛర్ పూజ వేడుకలకు వేదికలుగా మార్చేస్తున్నారు. ఈ చిత్రంలో బీహార్ ప్రజల అతిపెద్ద పండుగైన ఛర్ పూజ నేపథ్యంలో కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. అంతేకాకుండా, 'బీహార్ కోకిల'గా ప్రసిద్ధి చెందిన దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన సుప్రసిద్ధ 'ఛఠీ మైయా' భక్తిగీతాన్ని ఈ సినిమాలో చేర్చారు. థియేటర్లలో ఈ పాట వస్తున్న సమయంలో ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. ప్రేక్షకులు తమ ఇళ్ల నుంచి 'ఠేకువా' అనే సంప్రదాయ పిండివంటను ప్రసాదంగా తీసుకువచ్చి, ఆ పాట ప్రసారమవుతున్న సమయంలో తోటి ప్రేక్షకులకు పంపిణీ చేస్తున్నారు. కొన్ని థియేటర్లలో ప్రేక్షకులు ఛర్ పూజ సమయంలో ధరించే సంప్రదాయ వస్త్రాలతో సినిమాకు హాజరవుతుండటం విశేషం. సినిమా ప్రదర్శనను ఒక పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తూ వారు తమ భక్తిని చాటుకుంటున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# స్టేజ్‌పైనే యాంకర్ సుమ కన్నీళ్లు!

టాలీవుడ్‌లో యాంకర్ సుమ కనకాల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దశాబ్దాలుగా తనదైన యాంకరింగ్ శైలితో ప్రేక్షకులను అలరిస్తున్న సుమ.. సినిమా ఈవెంట్లు, ప్రీ రిలీజ్ వేడుకలు, టీవీ షోలు, ప్రమోషనల్ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఎలాంటి ఈవెంట్ అయినా తన మాటతీరుతో, చురుకైన టైమింగ్‌తో, హాస్యంతో నడిపించగల యాంకర్‌గా సుమకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మాతృభాష తెలుగు కాకపోయినా.. తెలుగుపై పట్టు సాధించి అద్భుతంగా మాట్లాడటం ఆమెకు మరో ప్రత్యేకత. సుమ తన కెరీర్‌ను నటిగా ప్రారంభించారు. పలు సీరియల్స్‌లో నటించిన ఆమె.. 'వేయిపడగలు' సీరియల్‌తో ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత యాంకరింగ్ వైపు అడుగులు వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. చిన్న సినిమాల నుంచి స్టార్ హీరోల సినిమా వరకు దాదాపు అన్ని రకాల సినిమా ఈవెంట్లకు యాంకరింగ్ చేస్తూ వచ్చారు. టెలివిజన్ షోలతో పాటు సినిమా ప్రమోషన్లలోనూ సుమ పేరు ఒక బ్రాండ్‌గా మారిపోయింది. ఇలాంటి సుదీర్ఘ ప్రయాణం సాగించిన సుమకు తాజాగా స్టార్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఈ ప్రత్యేకమైన సంఘటన చోటుచేసుకుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ఎంపిక

చిట్యాల, అక్టోబర్ 1 : (అక్షర కలం)



నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సెప్టెంబర్ 29న నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ క్రీడాకారుల ఎంపికలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆగు దివ్యభాను అండర్--17 బాలికల విభాగంలో, 6వ తరగతి విద్యార్థిని ఏర్పుల ఊహస్మిత అండర్--14 బాలికల విభాగంలో, 8వ తరగతి విద్యార్థి గంగాపురం మనస్విక్ అండర్--14 బాలుర విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో అక్టోబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, చిట్యాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

# నేరేడుగొమ్మును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

నేరేడుగొమ్ము: మండల పరిధిలోని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రసంగించారు. నేరేడుగొమ్మును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు, అండర్‌డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, నూతనంగా నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, నూతన గ్రామ శాఖ అధ్యక్షులను సన్మానించారు. 630 సర్వే నంబర్ రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, పెళ్లిపాకుల రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. చివరగా ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి పారదర్శక పాలన అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దివిస్ కృషి అభినందనీయం

అక్షర కలం చౌటుప్పల్



చౌటుప్పల్ పరిసర గ్రామాల్లో నిరుపేదల విద్యాభివృద్ధికి పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని మండల పరిషత్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం దివిస్ పరిశ్రమ సహకారంతో రూ.50,53,560ల విలువైన 1,25,270నోట్ పుస్తకాలను సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి,వార్డ్ మెంబర్ అమరావతి,ఛైర్మెన్ సుగుణమ్మ,దివీస్ పరిశ్రమ ప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

# టీ.యం.యు.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ రెడ్డి నియామకం



చిట్యాల, అక్టోబర్ 01 (అక్షర కలం)

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన మంద వేణుగోపాల్ రెడ్డిని నియమించినట్లు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర, త్యాగాలను గుర్తిస్తూ, వారి కుటుంబాల సంక్షేమం కోసం టీ.యం.యు.ఎస్ నిరంతరం కృషి చేస్తుందని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. సంస్థ ఆశయాల సాధనతో పాటు ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం మంద వేణుగోపాల్ రెడ్డి చురుకైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యం చేసి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఉద్యమకారుల గౌరవం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీ.యం.యు.ఎస్ మరింత బలోపేతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.యం.యు.ఎస్ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు లింగస్వామి మాదిగ, బత్తుల నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి

## --ఎస్ఐఆర్' ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి
## -- నల్లగొండలో నల్లజెండాలతో వామపక్షాలు, టీజేఎస్ నిరసన
## -- ఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ.. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు ఎన్నికల కమిషనర్ పనిచేస్తున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.ఎన్నికల సంఘంలోని ఇతర సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని సత్యం ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకొచ్చిన చట్టంతో సంఘంపై కేంద్ర ప్రభుత్వ ప్రభావం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై అభ్యంతరం వ్యక్తం



చేశారు.తెలంగాణలో సుమారు 93 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిరక్షరాస్యులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, వలస కూలీలు, మైనార్టీ వర్గాలకు చెందిన ఓటర్లపై ఈ ప్రక్రియ ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తొలగించిన అర్హులైన ఓట్లను పునరుద్ధరించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని వారు తెలిపారు ప్రజాస్వామ్య, పౌరుల ఓటు హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాల్సి ఉండగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆరోపించారు.ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించే పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. తెలంగాణలోనూ భారీ సంఖ్యలో ఓటర్లకు నోటీసులు జారీ చేశారని, నల్లగొండ జిల్లాలో సుమారు 2.60 లక్షల మందికి నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఓటర్ల వివరాల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం వంటి ప్రక్రియలను స్థానిక స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాల్సి ఉండగా, అధికారాలను కేంద్రీకరించడం వల్ల ఓటర్లలో ఆందోళన నెలకొందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను విస్తృతంగా తీసుకోవాలని వారు కోరారు. నల్లగొండ జిల్లా అధికార యంత్రాంగం అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం కూడా రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై సమగ్ర విచారణ జరిపి, తప్పిదాలకు బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత ఎస్ఐఆర్ విధానాన్ని నిలిపివేసి పాత పద్ధతిలో ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని, అర్హులైన పౌరులందరి ఓటు హక్కును పరిరక్షించాలని కోరారు. ఈ డిమాండ్లపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పొన్నాల గోపాల్ రెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇందూర్ సాగర్ రాయ్ కృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రావణ్ కుమార్, టీజేఎస్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు సిపిఐ, సిపిఎం, టీజేఎస్, సిపిఐ ఎంఎల్ పార్టీల నాయకులు ఎండి. సలీం, దండెంపల్లి సత్తయ్య, కొండా అనురాధ నలపరాజు సైదులు, తుమ్మల పద్మ పబ్బు వీరస్వామి టి వెంకటేశ్వర్లు బలుగూరి నరసింహ ఎన్ రామలింగం, కె ఎస్ రెడ్డి, అవుట రవీందర్, గాదె నరసింహ, సత్యనారాయణ, బొల్లు రవీందర్, గంజి రాజేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

అక్షరకలం యాదాద్రి భువనగిరి

?యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, స్మార్ట్ రేషన్ కార్డులు నిత్యావసర సరుకులతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధికి దోహదపడతాయని తెలిపారు. అర్హత ఉండి కార్డులు లేని వారికి కూడా త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.



?అంతకుముందు గ్రామంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామాల్లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ఐక్య కూటమిని గెలిపించండి

## --కూటమికి ఐఎన్టీయూసీ మద్దతు

అక్షరకలం నల్గొండ

ఉద్యోగ భద్రత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం పై పూర్తి అవగాహన కలిగిన ఐక్య కూటమి నక్షత్రం బాణం గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఎస్ డబ్ల్యూ యు ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. చంద్రయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ ఆర్టీసీ డిపో దగ్గర కూటమికి మద్దతు తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి కూటమి కృషి చేస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యాలు ఆర్టీసీ కార్మికులు కూడా పొందేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. 2025 వేతన సవరణ కోసం కృషి చేస్తామని తెలిపారు. 2017, 21 వేతన సవరణ ఏరియల్ రిటైర్డ్ కార్మికులతో సహా అందరికి చెల్లించేందుకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ప్రైవేటీకరణ అడ్డుకోవడం సంస్థ అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఐక్య కూటమి క్లాస్ త్రీ బాణం గుర్తు, క్లాస్ సిక్స్ నక్షత్రం గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక హక్కుల కోసం పోరాటపటిన కలిగిన సంఘాలను గెలుపు కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి సి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు తెలియజేస్తుందని నల్గొండ ఖమ్మం రీజియన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నక్షత్రం గుర్తుకు రాష్ట్రవ్యాప్తంగా బాణం గుర్తు పోటీ చేస్తున్నాయని వాటిని గెలిపించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని, మహిళలకు సదుపాయాలు భద్రత ప్రత్యేక సౌకర్యాలు కల్పన కోసం పనిచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూటమికి మద్దతు తెలియజేస్తుందని విలీన ప్రక్రియ ముందుకు సాగాలంటే ఐక్య కూటమి గెలవాలని అందుకు కార్మిక వర్గం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో గౌరవ అధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షులు కందులు నరసింహ, సహాయ కార్యదర్శి కే. శ్యాంసుందర్, డిపో అధ్యక్షులు ఎం. నరసింహయ్య టీఎంయూ (అశ్వద్ధామ వర్గం) రీజియన్ అధ్యక్షుడు దయాజుద్దీన్ డిపో నాయకులు సాయి, బిక్షం,కె సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విద్యా రంగానికి 'టాప్ -5' టార్గెట్

--రాష్ట్రస్థాయిలో విద్యలో జిల్లా స్థానం మెరుగుపడాలి

--విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందింపజేయాలి

--జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

--ఎఫ్ ఎల్ ఎన్ సమావేశంలో అధికారులకు కీలక ఆదేశాలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం






విద్యకు సంబంధించి అన్ని విషయాలలో నల్గొండ జిల్లా స్థానాన్ని వచ్చే నెల నాటికి 5 వ స్థానం లో నిలపాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫాన్సో హై స్కూల్లో ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లకు ఉద్దేశించి ఎఫ్ ఎల్ ఎన్ (ప్రాథమిక సాక్షరత, సంఖ్యా జ్ఞానం) పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యా విషయంలో జిల్లా ర్యాంకు మెరుగుపరచాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందని అన్నారు. ఇందులో భాగంగా ముందుగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందింపజేయాలని, ఎక్కడైనా పాఠశాలల్లో విద్య పట్ల నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఈఓ లు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు , నిరంతరం పాఠశాలలను తనిఖీ చేయాలని, వెనుకబడిన పాఠశాలలతో పాటు, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, తరగతి గదిలో వెనకబడిన విద్యార్థులే ఉండరాదన్న భావనతో విద్యను అందించాలని, ఎంఈఓ లు యుడైస్ ను ఎప్పటికప్పుడు నవీకరించాలని, వచ్చే నెల నాటికి జిల్లాను రాష్ట్రంలో 5 వ స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే పలు సూచనలు, సలహాలు కలెక్టర్ తెలిపారు. విద్యతోపాటు శానిటేషన్, ఇతర అంశాల పట్ల కూడా ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,సెయింట్ ఆల్ఫాన్సో హై స్కూల్ ఫాదర్, తదితరులు ఉన్నారు.

# బీబీనగర్ సీఐగా సూర్య నాయక్

అక్షరకలం బీబీనగర్




బీబీనగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా సూర్య నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ ప్రభాకర్ రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. సూర్య నాయక్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# అక్టోబర్ 11న రెడ్ క్రాస్ ఎన్నికలు

--రెడ్ క్రాస్ నల్గొండ బ్రాంచ్ ఎన్నికల తుది ఓటర్ల జాబితా ప్రచురణ

-అధికారికంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల




ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ జిల్లా బ్రాంచ్ నిర్వహణ కమిటీ ఎన్నికలకు సంబంధించి తుది (ఫైనల్) ఓటర్ల జాబితాను గురువారం అధికారికంగా ప్రచురించారు. గతంలో ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, అప్పీళ్లను పరిశీలించిన అనంతరం రాష్ట్ర బ్రాంచ్ ఆమోదించిన సప్లిమెంటరీ ఓటర్ల జాబితాతో కలిపి ఈ తుది జాబితాను సిద్ధం చేశారు. ఈ మేరకూ ఎన్నికల అధికారి, జిల్లా సహకార అధికారి (జాయింట్ రిజిస్ట్రార్) టి. మమత ఎన్నికల సమగ్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఓటర్ల సౌకర్యార్థం తుది జాబితాను జిల్లా కలెక్టరేట్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, ఆర్డీవో, తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీస్ నోటీసు బోర్డులలో ప్రదర్శించినట్లు తెలిపారు.

-ఎన్నికల షెడ్యూల్ వివరాలు..

?నామినేషన్ల స్వీకరణ..3 అక్టోబర్ 2026 (ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు) స్థలం: జిల్లా సహకార అధికారి కార్యాలయం, నల్గొండ. నామినేషన్ల పరిశీలన (స్క్రుటినీ ): 5 అక్టోబర్ 2026 (ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు) స్థలం: జిల్లా సహకార అధికారి కార్యాలయం, నల్గొండ. నామినేషన్ల ఉపసంహరణ...6 అక్టోబర్ 2026 (ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు)?స్థలం: జిల్లా సహకార అధికారి కార్యాలయం, నల్గొండ.?పోలింగ్ (ఎలక్షన్స్ )....11అక్టోబర్ 2026 (ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంట వరకు)?స్థలం: రెడ్ క్రాస్ భవన్ (ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర), నల్గొండ. రెడ్ క్రాస్ సభ్యులందరూ నోటీసు బోర్డులలో ప్రదర్శించిన జాబితాను పరిశీలించుకోవాలని, పూర్తి వివరాలకు ఎన్నికల కార్యాలయాన్ని సంప్రదించాలని ఎన్నికల అధికారి టి. మమత సూచించారు.

# సమాజ నిర్మాణంలో వృద్ధుల పాత్ర వెలకట్టలేనిది

-- అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి

--కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

-- తల్లిదండ్రులను భారంగా భావించవద్దని పిలుపు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్లో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నంద్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో, కుటుంబాల ఎదుగుదలలో వృద్ధుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. వయసు పైబడిన వారిని భారంగా భావించకుండా, వారి అనుభవాలను నేటి తరం మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వయోవృద్ధుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన "తల్లిదండ్రుల, సీనియర్ సిటిజన్ల పోషణ, సంరక్షణ చట్టం" 2007 పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వయోవృద్ధుల కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దలు తమ ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వృద్ధాప్య పింఛన్లు, ఆసరా పథకాలు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబంలో వృద్ధులకు ప్రేమ, ఆదరణ, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హిమబిందు మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం కోర్టులో ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క వయవృద్ధులు ఆ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శశి కుమార్, పర్యవేక్షకులు నాగరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, సుదర్శన్ రెడ్డి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వయోవృద్ధుల సంరక్షణ కేంద్రం కోఆర్డినేటర్ నవీన్, భీమనపల్లి శ్రీకాంత్ తదితరులున్నారు.

# బాలల రక్షణ, నేరాల నియంత్రణకు శాఖల సమన్వయం అవసరం

-- కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్

అక్షరకలం నల్లగొండ

నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో బాలల రక్షణ, బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. బాలల విద్య, ఆరోగ్యం, రక్షణ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించాలని, బడి మానేసిన పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ కేసుల్లో భాగమయ్యారని ప్రస్తావిస్తూ... తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, పేదరికం,



చెడు స్నేహాలు, గంజాయి/మద్యం అలవాట్లు వంటి కారణాలను గుర్తించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలు నేరాలకు పాల్పడినప్పుడు కేవలం శిక్షలకే పరిమితం కాకుండా, బాల న్యాయ విధానాల ప్రకారం కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి ద్వారా సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చూడాలని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి, డీఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఓటర్ల ఇళ్లకు బిఎల్‌ఓలు

-- గ్రాడ్యుయేట్ ఓటుకు డిగ్రీ సర్టిఫికేట్ తప్పనిసరి

--జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సంబంధించి బి ఎల్ వో లే ఓటర్ల ఇంటింటికి వెళ్లి ధృవాత్రాలను పరిశీలిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై, అలాగే గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఎస్ఐఆర్‌కు సంబంధించి 100 శాతం నోటీసులు జారీ చేశామని, బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి సరియైన డాక్యుమెంట్స్ ద్వారా విచారించటం జరుగుతున్నదని, ఫారం -6 దరఖాస్తులు ఇప్పటివరకు 4300 పరిశీలించామని జిల్లా కలెక్టర్ వివరించారు. నల్గొండ -వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి స్థానానికి సంబంధించి రూల్ 31(బి ) ప్రకారం నోటిస్ పబ్లిస్ చేయటం జరిగిందని, ఇప్పటి వరకు ఫారం -18 ద్వారా 42,972 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరితగతిన క్షేత్రస్థాయి పరిశీలన చేసి వేగంగా పూర్తి చేస్తామని వివరించారు.ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, గతంలో 605 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ప్రస్తుతం 644 పోలింగ్ స్టేషన్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సర్ లో భాగంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బి ఎల్ ఓ లే క్షేత్ర స్థాయి లో ఇంటింటికి వెళ్లి విచారించాలని, వృద్ధులకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఫారం -6 లకు కచ్చితంగా డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం -6,7,8 లకు సంబందించిన వివరాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయాలనీ సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ మరల కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, 31అక్టోబర్ 2023 నాటికి డిగ్రీ పూర్తి అయిన వారు మాత్రమే అర్హులని, ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన జ్యూరిడిక్షన్ పరిధిలో నివాసం ఉండి ఓటు హక్కు కలిగి ఉండాలని,గ్రాడ్యుయేట్ మెమో మీద తప్పనిసరిగా గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో (రెవిన్యూ) అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, ఆర్డిఓ ఆశోక్ తదితరులు హాజరయ్యారు.

## పాఠశాలకు 20వేల రూపాయల పది ఫ్యాన్ల అందజేత

తుంగతుర్తి అక్టోబర్ 1( అక్షర కలం)

ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు సతీమణి హేమలత జన్మదిన సందర్భంగా టిఎస్ఆర్ఎస్ పాఠశాలకు (ఖూ౼ూ ౯ాఎౢశీశీ్రీ)20 వేల రూపాయల విలువ చేసి, పది ఫ్యాన్లను అందించడం జరిగింది. కృష్ణారావు మనవడు అయినటువంటి మన్వి బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. పాఠశాలకు గతంలో స్థలం అందించి పాఠశాల నిర్మాణానికి కృషిచేసిన సంకినేని కుటుంబం పాఠశాలకు 10 ఫ్యాన్ అందించడం హర్షణీయమని స్థానిక సర్పంచ్ మల్లెపక సాయిబాబా అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, సిబ్బంది స్థానిక ఉపసర్పంచ్ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు నారాయణ దాసు ,నాగరాజు, గాజుల మహేందర్ ,వార్డు మెంబర్లు బొజ్జ యాదగిరి నరేష్, నరసింహ, రాంబాబు ,నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి... సర్పంచ్ కుంభం మంజుల

తుంగతుర్తి నియోజకవర్గ 0 అక్టోబర్01 (అక్షర కలం)

తిరుమలగిరి;మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో పలు వార్డులలో మురికి కాలువలో చెత్తచెదరని పంచాయతీ సిబ్బందితో తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ కవర్లు, బయట పడవేయకుండా తడి చెత్త వేరూ చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ యాక్ట్ అమలు



**జగిత్యాల అక్టోబర్ 1 (అక్షర కలం)**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని లిపోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# బీజేపీ మహాధర్నా



**జగిత్యాల/మెట్‌పల్లి, అక్టోబర్ 1 (అక్షర కలం)**

పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట సమరభేరి మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. పట్టణంలోని ప్రతి వార్డులో నాణ్యమైన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న సమీకృత మార్కెట్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. హిందూ శ్మశాన వాటికలను ఆధునీకరించి అవసరమైన వసతులు కల్పించాలన్నారు. పాత బస్టాండ్, ఆర్టీసీ డిపో, ఆరపేట ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారి వెంట వర్షపు నీరు నిల్వ ఉండకుండా పక్కా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని నిరంతరం సరఫరా చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో ప్రత్యేక సుందరీకరణ, విద్యుత్ దీపాలంకరణ చేపట్టాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని నవీన్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్‌గౌడ్, బత్తుల జగదీష్, కలికోట శ్రీకాంత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప, వైస్ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, బిజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిమ్మత్‌నగర్ పాఠశాలలో విద్యార్థులకు హెల్త్ చెకప్



**వీణవంక, అక్టోబర్ 1( అక్షర కలం ):**

వీణవంక మండలం ఎంపీయూపీఎస్ హిమ్మత్‌నగర్ పాఠశాలలో గురువారం ఆర్‌బీఎస్‌కే జమ్మికుంట టీం 'ఏ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 25 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయగా, ఇద్దరు విద్యార్థులకు స్పీచ్ ప్రాబ్లమ్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మెడికల్ ఆఫీసర్ అభిలాష్ రెడ్డి, ఫార్మసిస్ట్ రసమ్య, ఏఎన్ఎం స్వర్ణలత, పాఠశాల హెచ్ఎం గోనె సత్యం, ఉపాధ్యాయులు వేణు రవళి ప్రియాంక, ఆయమ్మ రాధమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుంది.. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ నెల మొత్తం అంటే అక్టోబర్1వ తేదీ నుండి 31వ తేదీ వరకు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. కాబట్టి సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. నిబంధనలు పాటించాని వారి చర్యలు తప్పవన్నారు.



# రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తి చేయాలి..... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్, అక్టోబర్ 01(అక్షర కలం)**

రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ రెండవ విడతలో ఇంకా మిగిలి ఉన్న అర్హత గల ఇందిరమ్మ గృహ నిర్మాణాలలో సరైన లబ్ధిదారులను గుర్తించి, లబ్ధిదారుల దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలన్నారు. మొదటి విడతలో మంజూరై నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా సంబంధిత ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి నియోజవర్గానికి 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో గుడిసెలు, రేకుల ఇండ్లు, మట్టితో ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపులో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు గృహరహిత కుటుంబాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. రెండో విడతలో ఇంకా మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వివరాలను అందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు క్షేత్రస్థాయి



అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. . నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పథకం అమలులో పారదర్శకత వేగం సమర్థతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా పూర్తి చేయాలన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు గృహరహిత కుటుంబాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాహాసిల్దార్లు, హౌసింగ్ ఏ ఈ, డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

**కొల్చారం, అక్టోబర్ 01(అక్షర కలం)**

చేసిన పనులు కొంచెం ఖర్చు కొండంత.. పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ మోహన్ కుమ్మక్కై ఎవరికి దోచునంత వారు ఇష్టానుసారంగా గ్రామపంచాయతీ నిధులను డ్రా చేసుకొనిచున్నారు.కొల్చారం మండలం వరిగుంతం గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని టీఆర్ఎస్ యువ నాయకుడు దండు ప్రశాంత్ తేజ డిమాండ్ చేశారు. గ్రామంలో పనులు చేపట్టకుండానే చేపట్టినట్లు చూపిస్తూ పంచాయతీ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 1, 2026న ఖర్చు వివరాలు పేర్కొనకుండా సరస్వతి పేరుతో రూ.1,23,281, ఆగస్టు 4న పుట్లగళ్ల సువర్ణ పేరుతో రూ.1,83,089 డ్రా చేసినట్లు ఆరోపించారు. గ్రామంలో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసినట్లు



చూపిస్తూ ఆగస్టు 4న రూ.1,25,721, సెప్టెంబర్ 22న ఎల్ఈడీ బల్బులు, క్లాంపులు, వైర్ కొనుగోలు చేసినట్లు చూపిస్తూ రూ.44,900 డ్రా చేశారని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మోటార్ రిపేర్, పారిశుధ్య వాహనం డీజిల్ ఛార్జీలు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, గడ్డి మందు పిచికారీ తదితర పనుల పేరుతో పుట్లగళ్ల సువర్ణ పేరుపై రూ.1,25,454 డ్రా చేసినట్లు ప్రశాంత్ తేజ ఆరోపించారు. పనులు చేపట్టకుండానే తప్పుడు లెక్కలు చూపిస్తూ పంచాయతీ నిధులు ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజావాణిలో ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు వరిగుంతం గ్రామాన్ని సందర్శించి పంచాయతీ నిధుల వినియోగంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని దండు ప్రశాంత్ తేజ విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి, విద్యపై దృష్టి సారించాలి:

**నారాయణపేట, అక్టోబర్, 01, అక్షర కలం:**

నారాయణపేట, అక్టోబర్ 1: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధితో పాటు నిరంతర విద్యపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు. గురువారం సింగారం మలుపు వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ స్వయం సహాయక



సంఘాల విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, వృద్ధులు కేవలం పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, నిరంతర విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. వయస్సు ఎప్పుడూ అడ్డంకి కాదని, జీవితాంతం విద్యార్థులుగా ఉండాలని, ఉల్లాస పరీక్షల్లో ధైర్యంగా పాల్గొనాలని కోరారు.

ఈ సందర్భంగా వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్డీవో వెంకట్ రాములు, డిప్యూటీ డీఎంఅండ్హెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప, సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలస్వామి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు శుభవార్త: పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పరీక్షలకు ఉచిత కోచింగ్ :

**నారాయణపేట, అక్టోబర్, 01, అక్షర కలం:**

నారాయణపేట జిల్లాలో నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనకు ఉచిత ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ తెలిపారు. బీద, మధ్యతరగతి కుటుంబాల ప్రతిభావంతులైన యువతకు నాణ్యమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పత్రికా సమావేశంలో





వివరించారు. ఈ నెల 11న చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహిస్తామని, అందులో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తామని చెప్పారు. ఎంపికైన వారికి ఫిజికల్ ఫిట్నెస్, రాత పరీక్ష, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, మాక్ టెస్టులు, స్టడీ మెటీరియల్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణకు హాజరుకావాలనుకునే వారు క్యూఆర్ కోడ్ లేదా గూగుల్ లింక్ ద్వారా 08వ తేదీలోగా నమోదు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

# పట్టభద్రుల ఎన్రోల్‌మెంట్‌లో డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి చొరవ :

**45 మందికి పైగా పట్టభద్రుల ఎన్రోల్‌మెంట్.. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఓటు హక్కు పిలుపు**

**మహబూబ్‌నగర్/రంగారెడ్డి/హైదరాబాద్:**

మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్‌మెంట్ ప్రక్రియలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి స్వయంగా పట్టభద్రుల ఎన్రోల్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొని తన పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో పనిచేస్తున్న 45 మందికి పైగా పట్టభద్రుల సిబ్బందిని ఎన్రోల్ చేయించి, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు హక్కు వినియోగానికి మార్గం సుగమం చేశారు. 2023 నవంబర్ వరకు డిగ్రీ పట్టా పొంది, ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఈ నెల (అక్టోబర్) చివరి వారం వరకు తప్పనిసరిగా ఎన్రోల్‌మెంట్ చేసుకోవాలని డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. ఎన్రోల్‌మెంట్ ప్రక్రియ పూర్తి చేసుకున్న పట్టభద్రులు మాత్రమే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందని, కాబట్టి అర్హులైన పట్టభద్రులందరూ చివరి తేదీలోగా ఎన్రోల్ చేసుకోవాలని ఆయన కోరారు.



# భూభారతి రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1 :**

జిల్లాలో భూ భారతి రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం కోహెడ మండల కేంద్ర పరిధిలోని జుమ్లా తండాలో నిర్వహించిన భూ భారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు 90 సంవత్సరాలుగా క్రితం భూ సర్వే నిర్వహించారని మారుతున్న కాలంతో పాటు పెరిగిన జనాభా వలన భూమి కొరత కారణంగా భూ సమస్యలు అధికంగా తలెత్తాయని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి – రీ సర్వే ను నిర్వహిస్తుందని తెలిపారు. భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో రైతులు, భూ హక్కుదారుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రీ సర్వే పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి, భూ రికార్డులను పకడ్బందీగా నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముందుగా గ్రామ సరిహద్దు నిర్దేశించి, ప్రభుత్వం స్థలాలలో సర్వే చెయ్యాలని, తర్వాత పట్టా, అసైన్డ్ భూములను సర్వే చెయ్యాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఎస్. నవీన్ కుమార్, అర్ఐ, సర్వే అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955